శ్రీ హరి చంద్ర నాటకము

SL NO. 705

13666

శ్రీరస్తు.

శ్రీ రామచంద్ర శతకము.

705/11627

ఇయ్యది

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా అలపాడు వాస్తవ్యులు

శ్రీమాన్ ధనకుధరం రామానుజార్య కవిచే రచియింపబడి

పెంటపాడు శ్రీవైష్ణవ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

THE REGISTRAR OF BOOKS
MADRAS
5- JUN 1925

కాపీరైటు.]   1925.   [రు 0—4—0 లు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.



శ్రీ రామచంద్ర శతకము.

ఉ. శ్రీరమణీమనోహర వి ♦ శిష్టజనౌఘవిచార సంతతో
దార సురారిమార వర ♦ ధర్మసుధీర విలాసమేఘశ
రీర మునీంద్రవారనుత ♦ లీలవిహార ఖగేశవారణా
శ్రీరవివంశ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా.

ఉ. సారసపత్రనేత్ర బుధ ♦ సన్నుతపాత్ర మునీంద్రమిత్ర వి
స్తారమనోజపుత్ర జల ♦ దాభసుగాత్ర భవాదిచిత్ర సం
సారసుమిత్రపుత్రనుత ♦ శాత్రవజైత్రవిలాసయాత్ర ధా
త్రీరమణీశ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౨

చ. వరతిరుమంత్రమాత యుగ ♦ భార్యసమేత విరించితాత స
చ్చరమవరప్రదాత గురు ♦ సారతమార్గవినేత భక్తమం
దిర సుఖవార్తిరక్షక యు ♦ దీర్ణ సుపూత బలప్రభూత సూ
రిరమణకల్ప మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా ౩

చ. ఇనకులదీప పంక్తిరథ ♦ హృద్యప్రతాప మనోజరూప ద
ర్శననయసత్కలాప హరి ♦ శార్ఙ్గసుచాప యహల్యశాపమో
చన మునియజ్ఞరోప యరి ♦ సంహర శ్రీపతిగోప చారుయం
ఘ్రినలినకల్ప మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౪

ఉ. కారిసుమారయంశ కురు ♦ కాపురిమందిర సూరి నమ్మయా
ళ్వార యతీంద్ర నాథముని ♦ వందిత ధీరపరాంకుశాది స
త్పారసునామ దాసజన ♦ సారస వాసరరాజ వైరిజి
చ్ఛ్రీరమణీశ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౫

ఉ. యోగపథానువర్తి బుధ ♦ యోగ్యశతాళిజయోపశక్తి స
ద్భాగవతాళికీర్తిఖల ♦ నా వనసువ్రతభక్తి కేతకీ
భోగసుమానురక్తి శ్రుతి ♦ పూరితద్రావిడయుక్తి ముక్తిమ
చ్ఛ్రీగురుమూర్తి మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౬

చ. తిరుమలవంశపావన యు ♦ దీర్ణ యుకారపరస్వరూప భా
సురశరణాగతావన వ ♦ సుంధర ద్రావిడవేదకల్పనా
చరితపరోపమాన సుర ♦ సాలసమాన ఫణీంద్ర తింత్రిణీ
యిరజనివాస మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౭

చ. రవిశతకోటి తేజ నిజ ♦ రక్షితకల్పకభూజ ప్రాజ్ఞ స
త్కవనమునీంద్రబీజ వర ♦ ధర్మభుజంగమరాజ యంశసం
భవ జలజాక్ష తత్త్వత్రయ ♦ భావ జనాశ్రయ జాయమాన సూ
రివిరజనేశ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౮

ఉ. కేశవసూరిపుత్ర కురు ♦ కేశపవిత్ర విశాలనేత్ర స
ద్దేశికమిత్ర దర్శనవి ♦ ధేయజనాటవిచైత్ర సద్యశో
ధీశ రహస్యమంత్రయుత ♦ ధీర కుతర్కలతాలవిత్ర స
ర్వేశ సుపుత్రమాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౯

ఉ. కాంతిమతీసతీవిమల ♦ గర్భపయోదధిచంద్ర దేశికా
ఖ్యాతత నిత్యనైగమ వ ♦ దాంతప్రమాణ విధోక్తసాంద్ర శ్రీ
భూతపురీంద్ర దాసజన ♦ పూజిత పాదయుపేంద్రభాష్యకృ
చ్ఛ్రీతరుణీశ మాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౧౦

చ. ఉభయవిభూతినాయక గు ♦ రూత్తమ విష్ణుమతప్రకాశకా
ద్వ్యభయ యనూకచేతన సు ♦ తాంచితరక్షక దండనూకభూ
త్యభినవలక్ష్మణార్యక శు ♦ భాఖ్యనియామక దుర్మతోర్మికా
యిభమృగరాజమాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౧౧

చ. నృపసుత బ్రహ్మరాక్షస గ్రి ♦ హేప్సితతీర్థపదాంబుజాత దు
ష్కపట మతాంతరాంతకయ ♦ సాధ్యకుతర్కిత యాదవప్రకా
శ్యపచిత శబ్దపార్థతత ♦ శుష్కితవాక్సత యాంధ్రపూర్ణసూ
రిఫలితయోత్తమాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౧౨

ఉ. శ్రీమణవాళనామ యతి ♦ శ్రేష్ఠ ప్రపన్నభయాపకృష్ట స
త్కామిత ద్రావిడాగమ వి ♦ ధాధికధర్మ నిరూపకేష్టలో
కామల దిష్టసంసరణ ♦ మైత్రివిసృష్ట కవీంద్రనిష్ట యు
ర్వీముదసృష్ట మాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౧౩

ఉ. ద్రావిడవేదపారగ వి ♦ ధాత సుధామధురోక్తనేత స
ద్భావతపోవరాతత శు ♦ భాంగవినీత ప్రశాంతచేతనో
ద్భావిత కల్పజాత హిత ♦ ధర్మపరిపూత మునీంద్రచంద్ర సు
శ్రీవ్రత మాత మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౧౪

చ. వరవరమౌని సూరిజన ♦ వందిత దర్శన కారిచేతనా
పరిమితభద్ర శౌరి యతి ♦ పాలక పాదయుపేతు భూరిస
చ్చరమవ్రతానుసారి గురు ♦ సంసరణారి ఫణీంద్రరూపసీ
రిరహితమారిమాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౧౫

చ. నతజనసూరి సంసరణ ♦ నాశన మారిముఖాంబుజారి శ్రీ
పతి దనుజారి పాదయుగ ♦ వారిజధారి ప్రపన్నలోక స
త్కృతివరభూరి మస్కరిని ♦ కేతన శౌరి యతీంద్ర సమ్రిపా
లిత గురుచారి మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౧౬

ఉ. నీలయె గోదగాను భువి ♦ నిం దులసీవనమందు బుట్టి మేల్
బాలిక మేనుతో నఖిల ♦ పావనురాలును హంసయాన యాం
డాళను జానుపేరును స ♦ దానుగుణంబును శేషశేషి స
ల్లీలను బూను మాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౧౭

ఉ. ఆ మెయికంపు నాపయిట ♦ యందము నాపసకొప్పు నాకనుల్
బాల్మినచాదు నాపలుకు ♦ పల్కులు నాజిగిసోయగంబు గో
దా మదినెంచ గొల్లయువి ♦ దాయన నోమును నోచివారితో
నీమెయిబోల్చె మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౧౮

చ. శ్రుతులను బోలుపద్యముల ♦ సూక్తులుజూపులు వారిజాతముల్
స్తుతమగు మేలు నన్నయతి ♦ సోములు దండిల విష్ణుచిత్తులుం
దతతులసీలు దల్లియిలు ♦ ధారుణిరంగము రంగనాథులూ
ర్జితగతి నేలు మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౧౯

చ. వరతిరుపావు పద్దెము ల ♦ వారిగ ముప్పది జెప్పి మాలికల్
దిరముగదాల్చి విప్పినవి ♦ దిన్నగ వెన్నుని కొప్పిదంబుగా
వరలగ గప్పి గోదయన ♦ వారక నేలిన వాడికొప్పి భూ
రి రిపువుమప్ప మాధవపు♦రీశ రఘూత్తమ రామచంద్రమా. ౧౦

చ. వరవనమీనరూప యజ ♦ వాక్పథయాగమకల్ప సోమకా
సురపరనాశ చాపకర ♦ శుక్తిరథాంగకలాప చారుసుం
దరమణిదీప దుష్టజన ♦ దార్ఢ్యవిదారణరోప పాపచా
రిరుదితకల్ప మాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౧౧

చ. కమఠవరాంగదేవ రిపు ♦ కాండవినాశరథాంగ యచ్యుతా
బ్ధిమథన మందరాద్రిధర ♦ పృష్ఠ శుభాంగ దయాంతరంగ సా
రముని మనోబ్జభృంగ మద ♦ లంబతమిస్రపతంగ నిత్యసూ
రిమనుజరంగ మాధవపు♦రీశ రఘూత్తమ రామచంద్రమా. ౧౨

ఉ. ఆదివరాహకాయ చర ♦ మార్థప్రదావనిజాయ మాయజి
న్మేదినిశత్రులోకజయ ♦ మేధహిరణ్యాదృగంతసాయకా
పాదక యాతయామ చయ ♦ పావన సంయమ ఛాయ నాయకీ
శ్రీదయితాయమాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౨౩

ఉ. మేదినిమర్త్యసింహ తను ♦ మేళనరూప గురుప్రధాన ప్రి
హ్లాద ప్రభావజీవన హ ♦ తాసుర కాంచనకశ్యపాయు మృ
త్యోదయప్రాయభాను శశి ♦ యుగ్మసులోచన దానవారి సు
శ్రీదయితాత్మ మాధవపు ♦ రీశరఘూత్తమరామచంద్రమా. ౨౪

ఉ. వామనమూర్తి దేవ పతి ♦ వందితరూప త్రివిక్రమోక్తి ని
త్యామలకీర్తి సాధుజన ♦ ధర్మవశీకరవర్తి సౌమ్య స
త్యామితసాధ్య సాధన వి ♦ ధాయక శక్తి బలీంద్రదైత్య జి
చ్ఛ్రిమననా రిమాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౨౫

చ. ధర జమదగ్నిమస్కరి య ♦ ధార్థసుతావని పాలకాంత కో
పరసిక మేదినీ సుర ప్ర ♦ పన్నభయాపహ శాకపిత్రుమా
తృరుచిరభక్తి పూజకవ ♦ రేణ్య దయారసలోకనాథ ధా
త్రీరమణ పాకమాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౧౬

—♦ ద్వితీయ పాద సమము. ♦—

చ. దశరథసూన లక్ష్మణ స ♦ దానుమతీ ఘనదాస్యదాన స
ద్వశ రమణీప్రధాన పతి ♦ యర్థితభక్తనిధాన జానకీ
శశరథిధీర దానవ వి ♦ శంకటకాననవహ్ని బాణ సూ
రిశరణమాన మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౧౭

చ. హాలధరశౌరి కృష్ణ నిజ ♦ యగ్రజనీలసు వస్త్రధారి యు
జ్జ్వలబలరామసూరి నుత ♦ సారపరిష్కృతమారి రోహిణీ
లలనకుమార కేసరి సు ♦ రాదిమురారి సరీసృపాధ్యపా
ళీ లలితభూరి మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౧౮

ఉ. ధారుణి బుద్ధరూపక వి ♦ ధాయకసన్మణిశౌరి వైత్య సం
హారణి కార్యకారణి శు ♦ భాంగిసుభద్ర సతీమణీధవా
కారమణీతిబాధ కలు ♦ షాంతక పుష్కరిణీశగాత్రిమణీ
శ్రీరమణీశ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౨౯

—♦ ద్వి ప్రా స ము. ♦—

చ. కలికలుషాంధకార రవి ♦ కౌస్తుభరత్నవిభూష వక్షస
త్ఫలకవికాండ సూరి భువి ♦ ధర్మవిరుద్ధ వినాశవీర్య శ్రీ
యలికవిలాసభూరి ఛవి ♦ యార్యవరార్పిత కల్కిరూప భా
వ్యలకరుణేక్ష మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౩౦

—♦ ద్వి ప్రా స ము. ♦—

ఉ. బద్ధులు దేహమాత్మ మతి ♦ బద్ధులు జీవపరాత్మ భ్రాంతి సం
బద్ధులు నీషణత్రయు వి ♦ వాదక రాధమ వృత్తిచిత్తదు

ర్బుద్ధులు సంచితార్థ గణ ♦ భుక్తనిషిద్ధులు వ్యర్థులీనరుల్
వృద్ధిలగారు మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౩౧

—♦ ద్విప్రాసము. ♦—

ఉ. ముక్తులు సర్వసంసరణ ♦ మూలఘలాశమ తీంద్రియాది స
న్ముక్తులు దేశికానుమతి ♦ ముఖ్య పథాంతరవర్తనక్రియా
సక్తులు మంత్రతంత్రయుత ♦ సారమనోప్సితక్షేత్రసిద్ధులుర్
రిక్తులుగారు మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౩౨

—♦ ద్విప్రాసము. ♦—

ఉ. నిత్యులు విష్ణుసన్నిధి వి ♦ నిశ్చయకింకరవృత్తి చిత్త స
న్నిత్యులు భక్తి భాగవత ♦ నిర్మల దర్శనకాంతభూషితుల్
సత్యులు నార్యపాద జల ♦ జాతసమర్పితపూజ పాత్ర సా
హిత్యులుజూడ మాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౩౩

ఉ. స్వార్యపరార్య సర్వగురు ♦ చక్రి పరాంకుశ దాసయామును నా
చార్యులరామ మిశ్రజల ♦ జాత్తుల నాథమునీ శఠారిసే
నార్యుల శ్రీరమావరుల ♦ నార్యుల నందరిగొల్తు నాత్మశ్రీ
యార్యకరుండ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౩౪

చ. చరమపరత్వమంత్రయుగ ♦ సార గురుత్వత్రయాఖ్య తత్వసు
స్థిరసుముఖత్వ గుహ్య ♦ త్రికతీర్థ సమత్వవిశేషకత్వ భూ
సురశరణత్వ భాగవత ♦ సుస్థితి సత్వమహేశకత్వ భూ
రిరమణకత్వ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౩౫

ఉ. భానుసమాన తేజ సుర ♦ వారశరణ్య కరాజభావ గా
మానుజ కల్పభూజ తిరు ♦ మంత్రయుగోక్తసమాజ స్త్రీజనా
నూనమనోజబీజ యజ ♦ నూత్నసమర్పితపూజ భూమిజా
ప్రీణనరాజ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౩౬

—♦ అనుప్రాసము. ♦—

ఉ. ఈశ సతీశ ముఖ్యధర ♦ ణీశ కపీశ యతీశ యాశ
ర్వేశ పరేశ యాశరప ♦ తీశ పినాకకరీశ పాలనా
వేశ యశోధికాశ చయ ♦ వేష్టితతామసి సుప్రకాశ ఛా
యేశ సురేశ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౩౨

—♦ అచ్చ తెలుగు పద్దెములు. ♦—

చ. చిలువలఱేడు సెజ్జ సిరి ♦ చేడె నిలాలుగ పజ్జరక్కసుల్
నిలువగ లేరు మజ్జససి ♦ నింగిగదా దెలియంగ హజ్జ ప్రా
బలుకుల కెల్లనొజ్జ గన ♦ బల్ జగముల్గద బొజ్జలోన నీ
కెలమిదిగుజ్జ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౩౩

ఉ. రక్కసిసూడు మేల్మనుమ ♦ రాలు మగండును తాతతండ్రి పెం
పెక్కిన మామ మామ భువి ♦ పెండ్లమునుంగలవాడు వెన్నుడిం

పెక్కన సంకుదారి కటి ♦ వేలుపు చుట్టడిదంబుబట్ట వా
డెక్కువవాడు మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౩౯

చ. సిరివరుడుడ్డకేలుగల ♦ జేజె పసిండిమడుంగుదాల్చు చం
దురుడు నివంబుసూడు గను ♦ దోయిగలాడెదమచ్చసామి మేల్
తరిమలదారి నల్లనయ ♦ తామరపొక్కిలి వాడుబమ్మ తం
డ్రిరువుగనేల మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౪౦

ఉ. సామి యెదందునుంచు సిరి ♦ సామి గనంబును బెంచునడ్డ నీ
స్వామిజగాన నెన్న దగువారలు సాటిగలేమిదల్ప రా
రామియటంచు మేల్ గదియ ♦ బూమినిమిమ్మెదగాంచమానిసుల్
యేమిట నెంచ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౪౧

—♦ శుద్ధాంధ్ర నిరోష్ఠ్య శకటరేఫ ప్రాస చంపకవృత్తము. ♦—

చ. కటదను జేతులన్నుడుల ♦ గ్రాలగనిన్ను నుసత్తినిచ్చులు
న్నటిది జెలుల్దొలంగ గను ♦ నొయ్యన నెంతయు నెట్టిజెన్ను గా

నఱిగోఱ లేక నాఱడెడ ♦ నొదలనాఱు గొనాల్ దోలంగ నీ
కిఱికిగనుందు మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౪౨

—♦ ద్వి ప్రా స ము. ♦—

చ. ఎఱుగను నేనటన్న నత ♦ డే మెఱిగింపగలాడు తత్వ ము
న్నెఱుగుదునన్న వాడె యెది ♦ యేమి నెఱుంగనివాడు జ్ఞానము
న్నెరుగడు దన్నుదా ననుచు ♦ నెంచగబోల్పక నేది మిమ్ము లో
నెఱుగుటగాదె మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౪౩

ఉ. పన్నగశాయి నిన్నె మది ♦ బాడితినోయి జగానబ్రోవ నీ
వున్నది హాయి చేడెవలె ♦ నొప్పగజేసితి ఱాయినోయి నీ
కన్న మరెవ్వరింగితము ♦ గన్నది లేదుగదోయి పక్షి రా
జెన్నహుమాయిమాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౪౪

ఉ. అన్నవు సర్వలోకముల ♦ కన్నవు లక్ష్మణమూర్తి కెన్న నీ
వన్నవుగా సుభద్రకును ♦ నన్నవులే గదనామమర్త్యుకు
న్నన్నవు ద్రౌపతీసతికి ♦ నన్నగదా బలభద్రుడెన్న నీ
కెన్నగ భూమి మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౪౫

చ. పుడమిని గర్మభూమి మన ♦ బుట్టుటగష్టము బుట్టెనేని దా
సుడనని మర్త్యుడంటరుడు ♦ సొంపుగ న[illegible]న మిమ్మునమ్మి దా
నుడువుటజోద్య మట్లనుడి ♦ నుండిననాత్మ సమర్పణంబు దా
నిడుటరుదండ్రి మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౪౬

ఉ. చాలిక వద్దువద్దు యిహ ♦ సౌఖ్యములెన్నను నాకు భూమిపై
జాలికమీ పదార్చకుల ♦ సంగతియే బదివేలు వేడ్కై
జాలిక మిమ్ముగూర్చి యన ♦ జాలనుసుమ్ము భవాబ్ధి దాటనై
యేలిక నన్ను మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౪౭

చ. చరణములందుగంగ వర ♦ శయ్యగనంగ భుజంగమెల్లెడ
న్నిరతము నీప్రసంగమె ద ♦ నిల్పినవారి తోసంగమొందు నీ
పురమది రంగమంగజుడు ♦ బుత్రుడెరుంగ ఘనాంగవెన్న దాం
గిరవు జెలంగ మాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౭౮

చ. వడిధనవంతు డత్యధిక ♦ వంతుడు సద్గుణవంతు డల్పవం
తుడు ఘనరూపవంతుడు బు ♦ ధోత్తమవంతుడు శాంతవంతు డే
ర్పడ దయవంతు డర్ధికృప ♦ వంతుడునుం గన మీరెయిద్ధరె
వ్యోడమతింత మాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౭౯

—♦ నిరోష్ఠ్యము. ♦—

చ. ఇనశశినేత్ర శేషశయ ♦ నేందిరనాథ ఘనాంగసూత్ర సా
ధనయతిక్షేత్రయుక్త హల ♦ ధారకనిష్ఠ సురేంద్రచిత్ర కా
రినలినసూన యర్చితసు ♦ రేశ త్రినేత్రనుతాఘనాశ సూ
రిన రసిఖాఖ్య మాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౮౦

ఉ. వాసిగ విష్ణుదాసులగు ♦ వారలదప్పుల నెంచ గీడు దూ
ర్వాసుడు నంబరీషునకు ♦ బక్షివరుండిల శాండిలీ సతిం
జేసిన దప్పులెంచ గడు ♦ జెన్నటికైన భయంబువుట్టు సూ
శ్రీసతినాథ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౫౧

చ. అగచరుడొక్కనారి కెడ ♦ మందినదత్ఫలభోగ్య వస్తువుం
దగగొనలేని యట్లు మిము ♦ దైవముగ గనుగొన్న మానవుం
డగచరుమాడ్కి భోగ్య ఫల ♦ మందగలేడు గురుండుగల్గ మి
న్నెగుపుతొనుండ మాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా.

ఉ. ఓరెము బప్పునేతులును ♦ హెూళిగలుం బరమాన్నమప్పడాల్
బూరెలుచారు గారెలును ♦ భూర్ణములల్లపు బచ్చడింపుగ
క్షీరముదక్రము స్సధిని ♦ సిద్ధమొనర్చితి నారగింపుమో
శ్రీరమణీశ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౫౩

— ♦ దుష్కర ప్రాసము. —

ఉ. శుష్కము దేహమూలమిల ♦ శోణితమస్థులు చర్మమాంసమ
స్తిష్కములంత్రరోమ యుత ♦ చిత్రమునిందు గనంగలాభము
న్నిష్కము లేదు మానవుడు ♦ నెమ్మది నెంచగ మిమ్ము నమ్మ పా
రిష్కృత మొందు మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౫౮

— ♦ ద్వి ప్రాసము. ♦ —

చ. శరణనుచుంటి నాకు నిదూ ♦ సౌఖ్యములిమ్మని గోరనంటి స
త్కరుణను జూపుమంటి నిను ♦ గన్నది పెన్నిధియంటి నొంటి నీ
చరణములండనుంటి జల ♦ జాక్షయటంటి ముకుంద గంటి నే
నెరనఱదొంటి మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౫౯

ఉ. నీచుడ జంగ లుండను వి ♦ నిశ్చయజ్ఞాన విహీనచిత్తదు
రోచనబద్ధ కంకణుడ ♦ నుత్తమధర్మ విరోధమోహ కా

ర్వోచిత నిత్యకింకర వి ♦ ధోక్తపరుండను నెట్లుబ్రోతువో
శ్రీచిరజీవి మాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౫౬

ఉ. ఋక్షములందు ఋక్షపతి ♦ వృక్షములందున గల్పభూజముం
బక్షులయందు బక్షిపతి ♦ బన్నగులందున బన్నగేంద్రుఁడున్
యక్షులయందు యక్షపతి ♦ నార్యులయందున లక్ష్మణార్యుఁడు
న్నిక్షితి హెచ్చు మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౫౭

చ. వనములలోన దండకము ♦ పావనదేశములందు రంగము
ఖనిజములందు రత్నమును ♦ క్ష్మాధరమూర్తులయందు మేరువు
వ్వనజములందు సింహమును ♦ వాసిగ నన్నటులీవుబుట్టితీ
వినకులమందు మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౫౮

—♦ శుద్ధాంధ్ర పంచ ప్రాసోత్పలమాలా వృత్తము. ♦—

ఉ. చుట్టల నేస్తముల్ వదలి ♦ సొంపుగ నన్నెదనుంచువారి కే
జుట్టల నేస్తముల్ నగుదు ♦ సుమ్మలవారలు నాకునేల లో

జుట్టల నేస్తముల్ నగును ♦ సుమ్మని మీరలు జెప్ప మానిసుల్
నిట్టుల నేస్తు మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౫౯

చ. కులగుణరూప యౌవన స ♦ కుత్సితయాశ్రమ దేహమూల నీ
తుల మది నెంచ కాచ్యుతుని ♦ దోడుగ నమ్మిభజించు దాసులం
దులలిత భక్తినార్యులని ♦ దొత్తునమస్కృతి జేయుబోవు శ్రీ
యిలవరుడందు మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౬౦

చ. పజదారకైన గెల్వగన ♦ పారముమాంపను దాని గెల్వగా
నిజమగుమందు దెల్పెదను ♦ నీరజనాభుని గొల్చి ముక్తి ది
గ్విజయముబొంది భాగవత ♦ వీరుల జెంది తరింపమేలు భూ
రిజలజనేత్ర మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౬౧

చ. రతిపతితంత్ర మర్మచయ ♦ రాజి నెరుంగని వానికంగనా
తతరతి చిత్తముంగరుగ ♦ దారసమొందగ లేనియట్లు శ్రీ

పతిమతిగాంచి నిష్టమెయి ♦ బల్కనివానికి బొందుబెట్టు శ్రీ
హితగతినెందుమాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౬౨

ఉ. అక్షయ విశ్వరూప వర ♦ దాంఘ్రియుగాంబురుహప్రధాన వి
శ్వాక్ష కులప్రదీప రఘు ♦ వంశపురందర సన్నుతాంగ హ
ర్యక్షకుశేశయాల యస ♦ ఖార్యజనావన మోక్షమార్గ సూ
రేక్షణకల్ప మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౬౩

చ. తెలిమలదెల్లమాత్రికు దెలి ♦ దీవినెలందలదాల్పు నింగిజాల్
నెల జగడంపుబువ్వ రుసి ♦ నీరునుబాల్ వెలిజేయుపక్కి మొ
ల్లలరులుబాలు ముత్తియము ♦ లందసమెన్నిక జేయునట్టి వా
డిలగననీవె మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౬౪

చ. నరకులమందుబుట్టి ♦ తననైజపుఁగర్మ మొకందుబోవ దా
స్థిరమతినెవ్వడే నిచట ♦ జేరుటలెందుకటంచు నెంచ మా

వరుడతనింగృపాత్మ గన ♦ వైరిజయంబున ముక్తినొందు మే
లిరవుగనేల మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౬౫

చ. శ్రుతిపథధర్మమార్గనయ ♦ శోభితనిత్య చరిత్రప్రకాశ స
న్నుతిహిత లక్షణాన్విత మ ♦ నోచితకావ్య ప్రదీపశాంత కృ
ద్ధతరత భారతాఖ్యయుత ♦ తాత్వికసంయుత కృష్ణరూప సూ
రితరణివంశ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౬౬

చ. నరశుకపుండరీక బలి ♦ నారదవ్యాస సురాపగాసుతా
శరపతిపుత్ర రుక్మకర ♦ శౌనకవాయుజ యంబరీష పం
క్తిరథ కనిష్ఠశ్రేష్ఠ ముని ♦ ధీరపరాశర భక్తలోక భూ
రిరమణ రక్ష మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౬౭

ఉ. తాళమృదంగగీత యుత ♦ తాండవజన్య సమస్తసౌఖ్య స
ద్వ్యాళకులాధినాథశయ ♦ భవ్యఖగేశ సువాహతీక్ష్ణ బా

ణాళిధృతారిసంహరణ ♦ నారదవంద్య త్రివిక్రమాఖ్య శ్రీ
హేళివినోద మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౧౮

చ. ఘను డనవద్యు డవ్యయు డ ♦ ఖండుడు నచ్యుతుడర్క తేజు డ
ర్చనుడరి రిక్తుడార్తజన ♦ రక్షకుడూర్జితు డాలవాలు డ
త్యనుపముడార్య పోషకుడ ♦ సాధ్యుడనుగ్రహు డానుకూల్యుడా
హీనటనుడీవ మాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౧౯

ఉ. నిర్మల కృష్ణగాత్ర నవ ♦ నీరజనేత్ర వికుంఠ క్షేత్ర స
ద్ధర్మచరిత్ర సర్వజన ♦ దర్శనపాత్ర మునీశమిత్ర దు
ష్కర్మలతాలవిత్ర సుర ♦ శత్రువనాంతర వీతిహోత్ర పా
పేర్మశలాక మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౨౦

చ. స్థిరమతి విష్ణుచింతనము ♦ సేయక జిత్తవికార సాధనాం
తరపరులైన బావనిని ♦ దైత్యసుతుం డజబాణబంధనం

బురువడిజేసి నమ్మకెద ♦ నొప్పగమోకుల గట్టినట్లు సు
మ్మొరిగిననేరు మాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౭౧

చ. తనువు నుజిత్తు నచ్యుతుడు ♦ దత్వములెన్నగ మూడునందు జే
తనుడు శరీరబంధు భ్రమ ♦ దాల్చక గల్గినయట్టి రెంటికిం
గన బరమాత్మమూలవరు ♦ గామది నెంచినబోత్రుతువీవు శ్రీ
యినకులచంద్రమాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౭౨

ఉ. తారకభోగ్య పోషక వి ♦ ధాయక రూపకలోకపాలకా
కారకరేంద్ర రక్షక ప్ర ♦ కాశకరాంచిత పాకశాసనా
ధారకవీశ కల్పశుక ♦ తాపసరాక ప్రతీకకీర శా
రీరక శాక మాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౭౩

ఉ మారుతి సూర్యసూతి వర ♦ మానిసతీమణి జానకీసతీ
వీర విభీషణాసుర ప్ర ♦ భీప్సితభూతి భయాపహేతి దు

ర్యారపరాక్రమోర్జిత వి ♦ రాజితరీతి యతీంద్రప్రీతి పా
పేరితనీతి మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౨౪

ఉ. సారశరణ్యమన్య మతి ♦ సల్పనిదొక్కటి భోగ్యమన్యులం
దారయ లేని దొక్కటి వి ♦ ధేయత శేష మనన్యమైన నా
కారత్రయంబు నయ్యెనది ♦ గల్గినభక్తి ప్రపత్తిహెచ్చు ధా
త్రీరవివంశ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౨౫

ఉ. కాయిక వాఙ్మనోకృతపు ♦ గర్మములెన్నగ జీవనైజముల్
మాయక శాంతశ్రద్ధ దమ ♦ భక్తితితీక్ష శమంబులంద్రు సూ
కాయగుణంబులాశ మద ♦ కామసమత్సర క్రోధ మోహముల్
నేయెడనండ్రు మాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౨౬

చ. గరళముదిన్న శంభుగని ♦ గల్లరిజేజె దినంగజాలు నే
స్థిర ఫణిభర్తదాల్చెనని ♦ జెన్నటిపాముది మోయజాలునే

సిరివరులామములట్లు దెగి ♦ జేసిన జెల్లెనటంచు లాతిచే
నిరవుగగాదు మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౭౭

ఉ. వాసవ యగ్నిహోత్ర సమ ♦ వర్తిసురాది విషాధిపాశుగ
శ్రీసితికంఠ మిత్రశివ ♦ శేఖరదిక్పతు లష్టమాశ స
ద్వాసితులెన్న వారల క ♦ వారణరక్షణ శీలుడీవు స
ర్వేశపరేశ మాధవపు ♦ రీశరఘూత్తమ రామచంద్రమా. ౭౮

ఉ. చేతనరక్షణానఘ వి ♦ చారణ తత్వమయామోఘ భాసురా
తీత శరీరమేఘ బుధ ♦ ధీరత సత్యమహాత్మ శ్రీధవా
ఖ్యాత శ్రుతిప్రమాణ వర ♦ దాశరియుక్త ప్రపన్నలోక ధా
త్రీతరుణీశ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౭౯

ఉ. వారిధికన్యజాయ ఘన ♦ వర్ణనికాయ సుకాయమాయ సం
సారసహాయ యార్య జన ♦ సన్నుతదాయ గయాపనేయ దు

ర్వారభయానకాసురకు ♦ లాయ వినాశయుపాయ విస్మయ
శ్రీరవిప్రియ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౮౦

చ. తన కవిధేయ కాయము సు ♦ ధారసనాశన ప్రియమున్నవా
సనకృశపుష్పసారమును ♦ సంస్తుతికాంతి విహీనరత్నముం
దనపతి వాక్యమున్వినని ♦ దారయుగల్గిన లేనివారె సు
మ్మినకులచంద్రమాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౮౧

చ. జలరుహనాభయంచు జల ♦ జాక్షయటంచు నృసింహయంచు కో
మలతరహించు పంచజన ♦ మాన్యుడటంచు నుపేంద్రయంచు శ్రీ
లలనవరుండటంచు గురు ♦ లక్షణుడంచు విలాసుడంచు లో
నెలమిని నెంచుమాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౮౨

ఉ. కుంజరరక్ష మోక్షజన ♦ కోవిదపక్ష విశాలవక్ష స
త్కంజదళాక్ష రాక్షస వి ♦ తానవిపక్ష, సుశీలదీక్ష భూ

రంజితదక్షు సంతత వి ♦ లక్షణకక్షు సుపక్షివాహ భా
త్రీజనకాంక్షు మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౭౩

ఉ. పట్టితినాంధ్రపూర్ణగురు ♦ పాదపయోజము లూర్ధ్వపుండ్రముల్
బెట్టితి నాననంబునను ♦ బేర్మిగరంబుల శంఖచక్రముల్
గట్టితి నిచ్చలున్మిగుల ♦ గావగనిన్నె భజింతుసుమ్మ నే
నెట్టులనైన మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౭౪

ఉ. రంగమునందుగాంచి నగ ♦ రంబునయోధను కుంభకోణ మం
దుంగడు జిత్రకూటమున ♦ దుర్ఘట దర్భశయంబునందు స
న్మంగళగోత్రమందును జ ♦ నార్దనమందును వానమామలం
దింగితపర్చ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౭౫

చ. మలినము నేదు నిక్కతను ♦ మర్మముగన్గొన టక్కరెన్న సం
చలనము నిక్కమెల్ల రకు ♦ జందముగన్గొన నక్కజంబు భా

సిలుటది యెక్కడన్నిటికి ♦ జేటుగదా ప్రాగరెక్క నిక్కమే
నిలబలమెక్క మాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౮౬

ఉ. కొందరు నిర్గుణుండనుచు ♦ గొందరు సద్గుణుడంచు నెందు గో
విందుడటంచు గొంద రర ♦ విందభవుండని గొందరుర్వి జా
క్రిందుడటంచు గొంద రమ ♦ రాధిపుడంచును గొంద రెంతు రు
ర్విందగ నిన్ను మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౮౭

ఉ. తొంటిమెయి న్నిముంగుటిచి ♦ తోరముగా నెదనమ్మి బూజనే
నొంటిగ జేసినాడ నొక ♦ నుంగవ బందువు సేయునీయెడల్
జంటగనుండి లక్కిబువి ♦ జంటనిలాలులగూడి నీవు మా
యింటనునుంటమాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౮౮

—♦ శుద్ధాంధ్ర ద్విప్రాసోత్పలమాలా వృత్తము. ♦—

ఉ. కల్ల నిజంబులుల్లసము ♦ గస్తిబవల్ రెయి చేడెమిండడుం
జల్లన వెట్ట వానచలి ♦ సాదువుమొద్దడు బత్తుడుత్త వా

డిగ్గను మేడదావి జవి ♦ నీరసబీరము లుండిలేము లం
ధెల్లనునీవ మాధవవు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౯౯

చ. కడలికిబైని నుప్పమను ♦ గట్టొక ఉేర్పడగట్టినట్లు నీ
బుడమిని లాతివేల్పులకు ♦ బుద్ధినిబత్తిని సేయగా డెయే
లెడిసిరి సామిని న్నదను ♦ రీతిగనం దికుమంతరంబులో
నిడినదెరుంగ మాధవవు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౧౦౦

—♦ త్రి పా్రస ము. ♦—

చ. పలికితి నస్మదార్యకృప ♦ బర్వ్విన నీశతకంబు నోటితో
బలికితి తత్సమాంధ్రమున ♦ బద్యములందగ గొన్ని వేరుగం
బలికితి నచ్చతెన్గునను ♦ బద్దెములందొగి గొన్నిబొ్రవగా
నిలగృతికర్త మావవు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౧౦౧

—♦ త్రిప్రాసము. ♦—

చ. కనగణలక్షణంబు తెలి ♦ గం బదపద్యపు నంతరంబు లే
గనగ నిఘంటుకావ్యముల ♦ గ్రొలుపదంబుల కర్థజాలమే
గనుగొన శాస్త్రముల్ జదువ ♦ గా ననుదప్పులనెంచ కేలు మో
యినగణతేజ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౯౨

—♦ శుద్ధాంధ్రోష్ఠ్య వృత్తము. ♦—

ఉ. బోరివవెమామమామవెపు ♦ వోపమమోము వెబమ్మబాబుమేల్
వావివెవమ్ము బాముబమ ♦ బాపవె బాబువె పాముపర్వు బల్
వావివె బమ్మిపప్పు బువ ♦ వావె నమేవము బాపవేమి మే
ల్మివమబూమి మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౯౩

—♦ సర్వోష్ఠ్యము. ♦—

ఉ. భావ భవాబ్జవై భవపు ♦ భావము మాత్మవిభో ప్రభుత్వభూ
భావ ప్రభావభావి భ్రమ ♦ పర్వవిపార్శ్వ భువేభ ప్రాప్తి మా

భావ భవోపమాప్త పరిభ ♦ వాభవబింబ భవిప్రవిశ్వ భా
వీవపు భవ్య మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౯౪

— ♦ అనుప్రాసము. ♦ —

ఉ. రాజసరోజసన్ముఖ వి ♦ రాజిత తేజపయోజ మిత్ర స
ద్విజయజాండ జీవన సు ♦ ధీజనభాజన కల్పభూజ కాం
భోజ కులాధిరాజ నిజ ♦ ముక్తవిలక్షణసమాజ పాద నీ
రేజ మనోజ మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౯౫

— ♦ త్రిప్రాసము. ♦ —

ఉ. కోరను దేహధర్మముల ♦ గోరను భూముల నగ్రహారముల్
గోరను దారసౌఖ్యముల ♦ గోరను సుమ్ము నిజంబ నీపురిం
గోరను దారసంపదల ; ♦ గోరెద నీపద దాస్యధర్మము
ద్వీరణధీర మాధవపు ♦ రీశ రఘూత్తమ రామచంద్రమా. ౯౬

చ. రకరకమైన పాటలను ♦ రమ్యమెలర్పగ బాడియాడుచో
దకతక తద్ధిణాంతకిట ♦ తక్కిటకిట్తక తాళమానముల్
ఝకచకలాడ నందరెద ♦ సంతసమందగ బ్రోతుపీవలో
నిక నెనరుంచు మాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౯౭

చ. సిరినవలా సకింగలిసి ♦ జెల్వగుబంగరు పల్లకీపయిం
స్మెరవడిజేసి బత్తులెద ♦ మేలు బొగడ్తలసేయనాల పా
డిరవుగనుండి గొల్లకొల ♦ మింపొనరించగ నాలగాచురా
పెరిగితినయ్య మాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౯౮

ఉ. సారుదెనాలి దక్కినదె ♦ సందగు నాఱుమయిళ్లలోను గుం
టూరునకుండు దూర్పుదిశ ♦ నొప్పగనామడలీరు దవ్వునం
జేరిక నాలపాడు నట ♦ శ్రీపతికృష్ణుని పేరనీవ మే
లీరిక లెతు మాధవపు ♦ రీశ రాఘూత్తమరామచంద్రమా. ౯౯

చ. ధనకుధరాన్వయుండు హరి ♦ తాఖ్యసుగోత్రుడునచ్యుతార్యుడే
జనకుడునాకు దల్లినర ♦ సమ్మనగాదగు రామసోదరా
ఖ్యనుమనువాడ నీదు కృప ♦ నంగనయు న్నరసమ్మ సంతు నం
దినకనుజుండమాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా.౧౦౦

—♦ గర్భగీత చంపకవృత్తము. ♦—

చ. మురహర మాధవారమణ ♦ మూర్తి సరీసృపరమ్యతల్ప సుం
దరతను శోభితాసుగుణ ♦ తత్వనిశాకర సూరినేత్ర దా
శరధి కృపార్ణవా నిఖిల ♦ సంసరణాంతక నీరజాక్ష శౌ
రిరమణానామమాప్రభుపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా.౧౦౧

ఉ. కాంచనచేల మన్మధవి ♦ కాసవిశాల కరీంద్రపాలకా
ర్యాంచితగోపబాల విబు ♦ ధాధిపసన్నుతశాలమాని శ్రీ

సంచితయాలవాల గురు ♦ సారవినోద సుశీలజాల లా
లించురసాలమాధవవు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౧౦౨

—♦ ద్విప్రాసము. ♦—

ఉ. భూసుర శ్రేష్ఠ వాచకము ♦ బొందుటలాగమ పారనైపుణి
న్భాసుర వేదశాస్త్రచయ ♦ పారములుత్తమ తత్వవృత్తుల
న్వ్యాస రమింపనీ వెగద ♦ తత్వమనందగు వృత్తిదాస్యమా
నేసరిబోవ్ర మాధవవు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా. ౧౦౩

చ. వరవుడనేలుమయ్య దణి ♦ వంగడమందున బుట్టినయ్య లో
నరయుగనుందువయ్య సిరి ♦ నాలుగనేలెడి జియ్యచయ్య నం
దిరువడులియ్యవయ్య సారి ♦ దింబులుమానిసినయ్య నెయ్యము
న్నిరువుగలయ్యమాధవవు♦రీశ రఘూత్తమరామచంద్రమా. ౧౦౪

చ. వసుమతి నాంధ్రపూర్ణగురు ♦ వర్య ప్రపన్నమతానివార్య మా
నసహారి కార్య భాగవత ♦ నైష్ఠికనిర్మల వీర్యధైర్య సా
హసపరిచర్య నిత్యవర ♦ దాభయదేశిక సూర్యవేద సూ
రిసవనధుర్యమాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా.౧౦౫

ఉ. హూణశకంబునందు శ్రుతి ♦ యుగ్మనవేందు శరత్సమాన శ్రీ
శోణితనేత్ర వత్సర సు ♦ శోభిత శ్రావణ పౌర్ణమాసికిన్
క్షోణినినీకు నంకితము ♦ జొప్పడనీ శతకంబుగూర్చితిన్
యేణహరుండమాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా.౧౦౬

చ. అలికులవేణి సీతసతి ♦ నద్భుతకీర్తిని బెండ్లియాడి స
ద్బలగుణశాలి లక్ష్మణుని ♦ దమ్మునితో గవగూడి దైత్యులం
జలమెనయుంగదుంచిపుర ♦ సౌఖ్యమయోధ్యను బొందుచుండు న
ట్లిలగననుండు మాధవపు ♦ రీశ రఘూత్తమరామచంద్రమా.౧౦౭

చ. చదువగ జంపకోత్పలపు ♦ జక్కనివృత్తపు పూలగూర్చి యిం
పెదగన దండనొండు రచి ♦ యించితి దాల్పుమి లెక్కకెన్నగా
బదిపదు లెన్మిదయ్యె నయ ♦ వారలెదీనికి దోడుసుమ్మ నే
డిదిగొనిబ్రోవమాధవపు ♦ రీశరఘూత్తమరామచంద్రమా.౧౦౮

శ్రీమదచ్యుత శఠకోప యతిరాజవరవర నిజగురుభ్యో నమః.

శ్రీరామచంద్ర శతకము

సంపూర్ణము.

తప్పొప్పుల పట్టిక.

పద్యసంఖ్య.	తప్పు.	ఒప్పు.	పద్యసంఖ్య.	తప్పు.	ఒప్పు.
8	కవిర	కవర	49	మతింత	మతిమంత
11	త్యక్తిక వ	వ్యక్తిక	50	సిఖాఖ్య	షఖాఖ్య.
12	యోక్త్ర	యుక్త్ర	53	ఘూర్ణను	బూర్ణము
25	మనానారి	మననార్త్ర	57	స్నిక్షితి	స్నీక్షితి
29	కోరణి	కారణి.	6?	దూర్చ	దూర్జి
40	దాల్చు	దాల్పు	76	మాయక	బాయక
41	బూమిని	రామికి	85	పగ్చ	కార్య
42	జెలుల్లో	చెలుల్లో	89	డిర్లు	డిల్లు
43	బోల్చిక	బోల్చిగ	?1	మావపు	మాధవపు

శ్రీవైష్ణవ పత్రిక.

ఇందు విశిష్టాద్వైత మత సిద్ధాంతములును, శ్రీవైష్ణవ ధర్మములును, పూర్వాచార్యులదివ్యచరిత్రములును, వారి ప్రబంధములకు ఆంధ్రభాషాంతరీకరణములు ప్రతిపద టీకాతాత్పర్యములును, శ్రీవైష్ణవ సంఘమునకు సంబంధించిన కాన్ఫరెన్సులు, సభలు, తీర్మానములు మొదలగు ననేకోపయుక్త విషయములు ముద్రింపబడును. ఇది మాసపత్రిక. న్యూస్ పేపరు కాదు. దీనియందిదివఱకు గొన్ని యమూల్య గ్రంథములు వెలువడినవి. స్వమతాభిమానులెల్లరును జాగుసేయక దీనికి చందాదారులగుట మంచిది.

చందా సంవత్సరమునకు రు 2-0-0 లు మాత్రమే. వి. పీ. ఖర్చులు వేఱు.

శ్రీవైష్ణవ పత్రికా కార్యాలయము,

పెంటపాడు, కృష్ణాజిల్లా.

ఈ గ్రంథ ప్రతులు కావలయువారికి క్రింది విలాసమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

ధనకుధరం రామానుజాచార్యులుగారు,

ఆలపాడు,

అమర్తలూరు పోష్టు,

గుంటూరు జిల్లా.